16వ వార్డులో సత్యాల సాగరికకు

ప్రజానీరాజనం

కాలనీల్లో హోరెత్తిన ఎన్నికల ప్రచారం.. హారతులు, పూలతో ఘన స్వాగతం

విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్, అక్టోబర్ 23:

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ వార్డులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సత్యాల సాగరిక ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. వార్డులోని పలు కాలనీలు, ప్రాంతాల్లో ఆమె పర్యటిస్తూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు హారతులు పట్టి, పూలు చల్లి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ప్రచారానికి ప్రజల నుంచి ఆత్మీయ స్పందన లభించడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది. పైనాపిల్ కాలనీ, జేఎన్ఎన్ యూఆర్ఎమ్ కాలనీ ప్రాంతం, దారపాలెం, కామేష్ నగర్,శ్రీకృష్ణపురం పాటు వార్డులోని ఇతర ప్రాంతాల్లో సత్యాల సాగరిక పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ ఎన్నికల్లో తమ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నిత్యావసర వస్తువుల ధరలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రజలతో మాట్లాడారు.

జగన్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం

ఎన్నికల ప్రచారంలో భాగంగా గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల గురించి సత్యాల సాగరిక ప్రజలకు వివరించారు. ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రస్తావిస్తూ తమ పార్టీకి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు వివరించారు.

హారతులు, పూలతో ఆత్మీయ స్వాగతం

సత్యాల సాగరిక కాలనీల్లో పర్యటిస్తున్న సమయంలో పలువురు స్థానికులు ఆమెకు హారతులు పట్టి, పూలు చల్లి స్వాగతం పలికారు. మహిళలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆమెను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. పలు ప్రాంతాల్లో కార్యకర్తలు, అభిమానులు కలిసి ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లారు. స్థానికులతో మమేకమవుతూ సాగిన ఈ పర్యటన ఎన్నికల ప్రచారంలో ప్రత్యేకంగా నిలిచింది.

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి

రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సత్యాల సాగరికను గెలిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఓటర్లను కోరాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక మద్దతుదారులు ప్రచారంలో పాల్గొని అభ్యర్థికి మద్దతుగా నినాదాలు చేశారు. ప్రచారంలో పలువురు ప్రజలు అభ్యర్థిని కలిసి తమ అభిప్రాయాలను తెలియజేశారు. 16వ వార్డులోని వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకుంటూ సాగిన ఈ ప్రచారం ద్వారా ఓటర్లతో నేరుగా మమేకమయ్యేందుకు సత్యాల సాగరిక ప్రయత్నించారు. ఎన్నికల నేపథ్యంలో వార్డులో ప్రచార కార్యక్రమాలు మరింత ఊపందుకుంటున్నాయి. ఈ కార్యక్రమం లో మంగరాజు, దుర్గారావు, వాసు, బంగారమ్మ, బాబురావు, గోవింద్,రాము, కామేష్,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776